నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

బుధవారం 1 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 1, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES




బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతూ తీర్మాన పత్రాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్‌కు అందిస్తున్న బీడీ టేకేదారులు, నాయకులు

# బీడీ టేకేదారుల కృతజ్ఞత

జీవనభృతి కల్పించిన బీఆర్ఎస్‌కు మద్దతు

- తీర్మాన పత్రాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్‌కు అందించిన రాష్ట్ర అధ్యక్షుడు రూప్‌సింగ్
- బీడీ కార్మికులకు అండగా కేసీఆర్: వినోద్

.. 8లో



### రాష్ట్రం రావట్టే నా ఇద్దరు కొడుకులకు నౌకర్లచ్చినయ్

మాది మారుపాక. నాకు ఆరెకరాల భూమి ఉన్నది. నేను ఎవుసం చేస్కుంట బతుకుత. నాకు ఇద్దరు కొడుకులు. ఉన్నదాంట్లనే వాళ్లను చదివించిన. ఆళ్లు కూడా మంచిగా చదివిన్రు. పెద్దోడు వేణు ఎమ్మెస్సీ, చిన్నోడు శ్రీనివాస్ బీటెక్ చదివిండు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత మాకు జాబ్‌లు వస్తయని అన్నరు. అనుకున్నట్టే తెలంగాణ అచ్చింది. మస్తు జాబ్‌లు పడ్డయ్. నా ఇద్దరు కొడుకులు దరఖాస్తు చేస్కొని బాగా కష్టపడ్డరు. పెద్దోడు వేణు రెండు జాబ్‌లు కొట్టిండు. 2019లో పంచాయతీ కార్యదర్శి అచ్చింది. మళ్ల 2020లో అగ్నిమాపకశాఖలో పోలీస్ కొలువొచ్చింది. ఇప్పుడు అగ్నిమాపక శాఖలోనే చేస్తుండు. రెండోడు శ్రీనివాస్‌కు 2016లో ఇరిగేషన్‌లో ఏఈగా నౌకరొచ్చింది. తెలంగాణ రావట్టే నా ఇద్దరు కొడుకులకు నౌకర్లు అచ్చినయ్. మాకు చాలా సంతోషంగా ఉన్నది. ఇంకా ఎంతో మంది పేదల పిల్లలకు నౌకర్లు వచ్చినయ్. ఇదంతా సీఎం కృషే.

- మేడుదుల ఎల్లయ్య, మారుపాక (వేములవాడ)






# స్వరాష్ట్రంలో కొలువుల వెలుగులు

## రాష్ట్ర సర్కారు సహకారం.. యువత కల సాకారం

అవి రెక్కాడితేగానీ డొక్కాడని బతుకులు. నిరుపేద కుటుంబాలు. 'తమ జీవితాలు ఇంతే.. పిల్లల భవిష్యత్ అయినా బాగుండాలి' అని కష్టపడి చదివించినా భవిష్యత్‌కు భరోసా లేని గడ్డు పరిస్థితులు. ప్రభుత్వాలు ఎన్నిమారుతున్నా ఏండ్ల తరబడి ఉద్యోగాల భర్తీ లేక ఆగమైపోయిన కుటుంబాల కొలువుల కల స్వరాష్ట్రంలో నెరవేరింది. నీళ్లు, నిధులు, నియామకాలు లక్ష్యంగా బీఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చీ రాగానే జంబో నోటిఫికేషన్లు వేస్తూ ఉద్యోగాలు కట్టబెట్టింది. గ్రూప్స్, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయఖ, పంచాయతీ ఇలా ప్రతి శాఖలో దశాబ్దాలుగా భర్తీకి నోచుకొని వేలాది పోస్టుల్లో నియామకాలు చేపట్టగా, యువత కల నెరవేరింది. ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాలకు భరోసా దొరికింది. పైరవీలు, అవినీతికి తావులేకుండా కేసీఆర్ సర్కారు కృషితోనే తమ పిల్లలకు ఉద్యోగాలు వచ్చాయని, తమ దశ తిరిగిందని తల్లిదండ్రులు సంతోషపడుతున్నారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నారు.

-రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ)

- తెలంగాణ ఏర్పాటు తర్వాత పారదర్శకంగా ఉద్యోగ నియామక ప్రక్రియ
- ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చి మరీ ప్రోత్సాహం
- దశాబ్దాల తర్వాత భర్తీకి నోచుకున్న ఖాళీలు
- ఉమ్మడి జిల్లాలో వేలాది మందికి జాబ్స్
- పేద, మధ్య తరగతి వర్గాల పిల్లలకు ఉద్యోగాలు
- కుటుంబాల్లో హర్షాతిరేకాలు
- సీఎం కేసీఆర్ కృషితోనే తమ పిల్లల కల నెరవేరిందంటున్న తల్లిదండ్రులు

..6లో



దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడను పరిచయం చేస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్



మాట్లాడుతున్న వాసుదేవారెడ్డి

# దివ్యాంగులకు ఆత్మగౌరవం

- సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమం
- ₹4,016 పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే
- బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి
- చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలి
- దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవారెడ్డి
- అభివృద్ధిని చూసి కేంద్రమే ప్రశంసించింది
- వేములవాడలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్
- ఆశీర్వదించండి.. రుణపడి ఉంటా : బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మీనరసింహారావు

.. 12లో

## మీ ఆశీర్వాదమే నాకు అండ

- ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలి
- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ విజ్ఞప్తి • మానకొండూర్ మండలంలో ఎన్నికల ప్రచారం

..12లో

## కాంగ్రెస్, బీజేపీ హింసను ప్రేరేపిస్తున్నయ్

- ప్రజల చేతుల్లో వారికి పరాభవం తప్పదు
- శాంతియుత పాలనలో తెలంగాణ నంబర్‌వన్
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య
- తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశం

.. 9లో



# మా మద్దతు రామన్నకే..

- ఏకగ్రీవ తీర్మానం చేసిన బాబాజీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు
- నామినేషన్ ఖర్చులకు ₹1,016 అందజేత
- అభినందించిన ఎంపీపీ మానస, ప్రజాప్రతినిధులు

సిరిసిల్ల రూరల్: తీర్మాన పత్రం, నగదును ఎంపీపీ మానస, నాయకులకు అందిస్తున్న బాబాజీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

.. 3లో